అవినీతి రహిత పాలన అందించాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

సిద్దిపేట, ఆగస్టు14 : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అవినీతి రహిత పాలన అందించాల్సిన బాధ్యత సీఎం రేవంత్‌రెడ్డిపై ఉందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని శ్రామిక భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కార్యవర్గ సభ్యులు శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపే మల్లేశ్, జిల్లా కార్యదర్శి మండ పవన్‌లతో కలిసి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇతర పార్టీలపై ఆధారపడి మద్దతు ఇచ్చిన రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు ఇచ్చారన్నారు. పేద ప్రజలకు మెండి చెయ్యి చూపి కార్పొరేట్లకు అడ్డగోలుగా కేటాయింపులు చేశారన్నారు. విభజన హామీలు కేంద్రం నెరవేర్చాలేదన్నారు. నాయకులు దినేశ్, దయానంద్‌రెడ్డి, కిష్టాపురం లక్ష్మణ్, సత్యనారాయణ, అందె అశోక్, శంకర్, బన్సీలాల్, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట, ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టర్ మను చౌదరి బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గురువారం ఉదయం మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెం డాను ఆవిష్కరించనున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సదానందం, డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య, ఐఅండ్ పీఆర్ ఏఈ తిరుపతి నాయక్, తహసీల్దార్ సలీం, మున్సిపల్ కమిషనర్ ప్రేరణ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

దుబ్బాక, ఆస్టు 14 : సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నివారణ చర్యలు చేపట్టాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు గ్రామంలో సబ్ సెంటర్, అంగన్‌వాడీ కేంద్రాలను అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో రికార్డులను పరిశీలించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ ఆనంద్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోలు డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీనివాస్, దుబ్బాక తహసీల్దార్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

బీఆర్ఎస్ అధినేత ఆశీర్వాదం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, కొత్తప్రభాకర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ యూత్‌వింగ్ నాయకుడుసంతోశ్‌రెడ్డి

జగదేవ్‌పూర్,ఆగస్టు 14: బీఆర్ఎస్ జిల్లా యూత్ వింగ్ నాయకుడు ఆలేటి సంతోశ్‌రెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకొని బుధవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మాజీ మంత్రి కేటీఆర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డిలను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలి

సిద్దిపేట కమాన్, ఆగస్టు 14 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీగా పోటీకి సన్నద్ధం కావాలని..గ్రామాల్లో పార్టీ బలోపేతానికి సీపీఐ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ పక్ష నేత చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఎఫ్ల గురువారెడ్డి భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సిద్దిపేట జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగిరి సత్యనారాయణ అధ్యక్ష తన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేని శంకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి మండ పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేశ్, వనేశ్, లక్ష్మణ్, శంకర్, అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బన్సీలాల్, రూపేశ్, గోపి, రజినీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కి జాతీయ జెండాను అందజేసిన పోస్టల్ అధికారులు

హుస్నాబాద్, ఆగస్టు 14 : మంత్రి పొన్నం ప్రభాకర్‌కు స్థానిక పోస్టాఫీసు అధికారులు, సిబ్బంది పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కలిసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను అందజేశారు. హుస్నాబాద్ సబ్‌పోస్టు మాస్టర్ అంజయ్య, పోస్టల్ అసిస్టెంట్ విద్యాసాగర్, సిబ్బంది హరీశ్, శిరీష, కుమార స్వామి, వరుణ్, సుధాకర్, పబ్బ శ్రీనివాస్, తిరుపతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జాతీయ జెండా అందజేస్తున్న పోస్టల్ అధికారులు

జూనియర్ డాక్టర్ల నిరసన

సిద్దిపేట, ఆగస్టు 14 : బెంగాల్‌లోని ఆర్జీకార్ మెడికల్ కాలేజీ దవాఖానలో మహిళా డాక్టర్‌ను అమానుషంగా హత్య చేసిన నిందితులకు వెంటనే కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తం గా జూనియర్ డాక్టర్ల నిరసనలో భాగంగా బుధవారం సిద్దిపేట పట్టణంలోని మెడికల్ దవాఖానలో వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు విధులను బహిష్కరించి దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. సిద్దిపేట జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు హేమంత్, అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్, సెక్రటరీ డాక్టర్ ధరణి జుడా నాయకులు అజయ్, నీతీశ్, ప్రకాశ్, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

చేర్యాల పీఏసీఎస్ చైర్మన్‌గా మెరుగు కృష్ణాగౌడ్

చేర్యాల, ఆగస్టు 14 : చేర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక బుధవారం పీఏసీఎస్ కార్యాలయంలో జరిగింది. సొసైటీ నూతన చైర్మన్‌గా కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్‌కు చెందిన మెరుగు కృష్ణాగౌడ్, వైస్ చైర్మన్‌గా చేర్యాలకు చెందిన వెలగల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గతంలో సొసైటీ చైర్మన్‌గా విధులు నిర్వహించిన వంగా చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ తాళ్లపల్లి నర్సయ్యపై సొసైటీ డైరెక్టర్లు అవిశ్వాసం ప్రకటించడంతో ఈ నెల 12న సొసైటీలో అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడంతో అవిశ్వాసం నెగ్గింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్ము రవి, మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, ముస్త్యాల కిష్టయ్య, డైరెక్టర్లు, నాయకులు ఉన్నారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు

చేర్యాల, ఆగస్టు 14 : ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించే విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు ఉత్తమ ఫలితాలు సాధించడం ఖాయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవయవం చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పి. అముములు, కె.భార్గవికి డిక్షనరీలు బహుమతిగా అందజేశారు. ట్రస్ట్ డైరెక్టర్ సురేశ్ కుమార్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పరశురాములు, విద్యాసాగర్, శ్రీధర్, కవిత, స్వప్న, శ్యామ్‌సుందర్, చంద్రమోహన్, అనూష, రేవతి, సంపత్, స్వప్న, బాబు, నజీయాబేగం, మల్లేశం పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

చేర్యాల, ఆగస్టు 14 : మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు మెప్మా సమాఖ్య రిసోర్స్ పర్సన్లు కృషి చేయాలని మెప్మా పీడీ హనుమంతరెడ్డి కోరారు. పట్టణంలోని పురపాలక సంఘంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ నాగేందర్ అధ్యక్షతన ఇందిర మహిళా శక్తి అమలు తదితర అంశాలపై మెప్మా సమాఖ్య రిసోర్స్ పర్సన్లకు అవగాహన కల్పించారు. మున్సిపల్ అధికారి కృష్ణ, ఏడీఎంసీ సంతోషి మాత, వివిధ బ్యాంకు అధికారులు, వార్డుల రిసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.

ఉద్యోగులను తెలంగాణకు తీసుకురావడంపై హర్షం

సిద్దిపేట, ఆగస్టు14: రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ పని చేస్తున్న 122 మంది ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడంతో పదేండ్ల తర్వాత తెలంగాణకు తీసుకురావడం సంతోషకరమని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కోమండ్ల విక్రంరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగుల కోసం పలుమార్లు ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ గారిని కలిసి వారిని తెలంగాణకు తీసుకురావడంతో కృషిచేసిన టీఎన్‌జీవో అధ్యక్షుడు జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ హుస్సేన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు యూనిఫామ్, ఐడీ కార్డులు అందజేత

దుబ్బాక, ఆగస్టు 14 : దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్, ఐడీ కార్డులు, బెల్ట్, షూస్ అందజేశారు. రూ.70 వేలతో పాఠశాలలోని 90 మంది విద్యార్థులకు యూ నిఫాం, ఐడీ కార్డులు, షూస్ బెల్టులను అందజేశారు. ముఖ్య అతిథిగా ఎంఈవో ప్రభుదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదత్ అలీ, ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాంబే శ్రీను పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

వర్గల్, ఆగస్టు14 : విద్యతోనే మనిషికి మంచి భవిష్యత్ ఉంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం వర్గల్ మండలం నెంటూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో వర్గల్ మండలం ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి మాసాన్‌పల్లి అశోక్ సొంతఖర్చులతో పాఠశాలలో చదువుతున్న 73 వి ద్యార్థినీ, విద్యార్థులకు దాదాపు రూ.45 వేల విలువైన క్రీడాదుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సారెడ్డి మాట్లాడుతూ విద్యఅనేది ఏఒక్కరిసొత్తుకాదని, దీనికి కులమత బేధాలు ఉండవన్నారు. మాజీ ఎంపీపీ నిమ్మరంగారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండల్‌గౌడ్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

గజ్వేల్, ఆగస్టు 14 : గజ్వేల్ పట్టణ శివారులో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నరనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్,గజ్వేల్ పోలీసులు బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకోగా, వారి వద్ద నుంచి రూ.25,460 నగదు, 8 సెల్‌ఫోన్స్, ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో మండల పరిధిలోని జాలిగామ గ్రామానికి చెందిన బూరుగుపల్లి కరుణాకర్, తాళ్ల అంజాగౌడ్, గజ్వేల్ పట్టణానికి చెందిన సుంకరి నరేశ్, బట్టు బలరామ్‌రెడ్డి, చింత సంతోశ్, గుందాడి విజయ్‌కుమార్, చిక్కుడు కృష్ణ, ప్రజ్ఞాపూర్‌కు చెందిన బట్టు చంద్రశేఖర్‌రెడ్డిలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

బెజ్జంకి, ఆగస్టు 14 : మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మాతంగి భారతి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహాన్ని సద్వినియోగం చేసుకొని మరింత ముందుకెళ్లాలని కోరారు. సూపరిండెంటెండ్ అంజయ్య, ఏఈ సమ్మయ్య, ఎంపీఎం నర్స య్య, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, సీసీలు, సిబ్బం ది పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు బానిస కావద్దు ..

చేర్యాల, ఆగస్టు 14 : యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దని, తాత్కాలిక ఆనం దం కోసం నిండు జీవితాన్ని కోల్పోవద్దని చేర్యాల సీఐ శ్రీను కోరారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని చేర్యా ల పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. అనంతరం గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఎస్సై నిరేశ్, అధ్యాపకులు, చేర్యాల పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విధులు నిర్వహించని వైద్యులపై చర్యలు తీసుకోవాలి

హుస్నాబాద్, ఆగస్టు 14: హుస్నాబాద్‌లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాత్రిపూట విధులు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వైద్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్న ఈ దవాఖానలో కనీసం ఇద్దరు వైద్యులైనా రాత్రి వేళల్లో అందుబాటులో ఉండి దవాఖానకు వచ్చే రోగులకు వైద్యం చేయాల్సి ఉండగా అలా జరగడం లేదన్నారు. బుధవారం తెల్లవారు జామున ఒక చిన్నారికి వాంతులు, విరేచనాలు రాగా దవాఖానకు తీసుకొస్తే ఒక్క వైద్యుడు లేరన్నారు. నర్సులే వైద్యం చేసే పరిస్థితి ఉన్నందున వెంటనే సదరు వైద్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు.

దేవాదాయ భూముల జోలికొస్తే చట్టరీత్యాచర్యలు

గజ్వేల్, ఆగస్టు 14: పట్టణంలోని దేవాదాయ భూముల జోలికొస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని రామాలయం, శివాలయం ఈవో శశిధర్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని ఐవోసీ కార్యాలయం వెనకాల సర్వే నెంబర్ 338లోని శివాలయం, రామాలయానికి చెందిన 6.02గుంటల భూమిలో బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు వందల ఏండ్లకు పైగా చరిత్ర కలిగిన రామాలయం, శివాలయాల నిర్వహణ కోసం దాతలు భూమిని ఇచ్చారని, ఎవరైనా చట్టాలను అతిక్రమించి కబ్జాలు చేసినా క్రయ విక్రయాలు చేయాలని చూసినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సిబ్బంది నరసింహారెడ్డి, రవీందర్ ఉన్నారు.

కార్మికులకు నిత్యావసరాలు అందజేత

గజ్వేల్, ఆగస్టు 14 : మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయమని ప్రతి రోజు పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో వారి శ్రమ వెలకట్టలేనిదని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. బుధవారం కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు, అప్రన్ డ్రెస్ కోడ్, గ్లౌసులులతో పాటు ఇతర వస్తువులను అందజేశారు. కమిషనర్ నర్సయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న చైర్మన్ రాజమౌళి

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మిరుదొడ్డి, ఆగస్టు 14 : మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌కు చెందిన నేరండ్ల వెంకట్ గౌడ్‌కు బుధవారం బీఆర్ఎస్ నాయకులు రూ.15 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గొట్టం బైరయ్య, బీఆర్ఎస్ నాయకులు గొల్ల రాములు, కాసకిష్టయ్య, అందె భూమా గౌడ్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండపాకలో..

కొండపాక (కుకునూరుపల్లి), ఆగస్టు 14 : కొండపాక మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. నాయకులు శ్రీనివాస్, సల్మాన్, వెంకటేశం, గొట్టె ఐలయ్య, గజ్వేల్ కరుణాకర్‌రెడ్డి, బట్ట వెంకటేశ్, దుద్దెడ ఎల్లాగౌడ్, చింతల యాదగిరి, వెంకటయ్య, దశరథం తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో బాధితుడికి చెక్కును అందజేస్తున్న నాయకులు

గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేగా త్రిబుల్ ఆర్

మెదక్ ఎంపీ రఘునందన్‌రావు



సమీక్షలో పాల్గొన్న ఎంపీ రఘునందన్‌రావు

గజ్వేల్, ఆగస్టు 14: హైదరాబాద్ చుట్టూ నిర్మించతలపెట్టిన త్రిబుల్ ఆర్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేగా కేంద్ర మంత్రి గడ్కరీ ఆలోచనలో ఉందని, ఉత్తర భాగం పనులకు డిసెంబర్‌లో శంకుస్థాపన చేయనున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని నేషనల్ హైవే అథారిటీ కార్యాలయంలో అధికారులతో ఉత్తరభాగం నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భాగ్యనగరాన్ని విశ్వనగరంగా మార్చేందుకు త్రిబుల్ ఆర్ నిర్మాణం జరుగుతున్నదని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా సర్వే పనులు పూర్తయ్యయన్నారు. ఇందులో అప్షన్ ఏగా ఇచ్చిన సర్వే 2021డిసెంబర్‌లో కలెక్టర్లకు కేంద్ర ప్రభు త్వం భూసేకరణ చేయాలని కొరిందన్నారు. నార్తన్ విభాగంలో త్రిబుల్ ఆర్‌కు 1933 హెక్టార్ల భూమి, 72 ఎకరాల అటవీ భూమి కావాలని గుర్తించామన్నారు. 20 ఏండ్ల కిందట అప్పటి అవసరాల కోసం రింగ్ రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. ప్రస్తుత అవసరాల కోసం త్రిబుల్‌ఆర్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. దీని ద్వారా 10జిల్లాలకు మేలు చేకూరుతుందన్నారు. దూరప్రాంతాలను కలిపేందుకు ఈ రోడ్డు నిర్మాణం దోహదపడుతుందన్నారు. జాతీయ రహదారులు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒకరోజు ఏడు కిలో మీటర్లు వేస్తే నరేంద్రమోదీ ప్రభుత్వంలో 32కిలో మీటర్లు వేస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు జశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 14 : మహిళలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న మాట్లాడుతూ మహిళాసంఘాలకు లక్ష రూపాయల నుంచి ఇరువై లక్షల వరకు బ్యాంకుల నుంచి రుణసాయం అందుతున్నదని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, మెప్మాకోఆర్డినేటర్ రాజు, అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్మీ కుటుంబాలకు సన్మానం

నంగునూరు, ఆగస్టు 14 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఎంచుకున్న రంగంలో రాణించి దేశ అభ్యున్నతికి తోడ్పడాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం అన్నారు. బుధవారం మండల పరిధిలోని మగ్ధూంపూర్ గ్రామంలోని నలుగురు ఆర్మీ యువకుల కుటుంబాలను ఆయన సన్మానించారు. ఆజాద్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ షఫీ, నాయకులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న రిటైర్డ్ ఆర్మీ జవాన్ చంద్రం

విద్యార్థులకు షూస్ పంపిణీ

మద్దూరు: విద్యార్థులకు షూస్ అందజేస్తున్న మండల స్పెషలాఫీసర్ రాధిక

మద్దూరు (ధూళిమిట్ట), ఆగస్టు14 : మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన అభయ ఫౌండేషన్, పీఎస్‌రావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన తవిటి భూమయ్య సౌజన్యంతో మద్దూరు మండల స్పెషలాఫీసర్ రాధిక చేతుల మీదుగా 214 మంది విద్యార్థులకు బుధవారం షూస్ పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తవిటి భూమయ్యను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మేక మల్లేశం, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్, పంచాయతీ కార్యదర్శి రజియా సుల్తానా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, ఆగస్టు 14 : మండలంలోని కల్లెపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ ఆదర్శ యూత్ సభ్యులు షూలను బుధవారం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూత్ అండగా ఉంటుందని తెలిపారు.

ఉపాధ్యాయవృత్తి ఎంతో పవిత్రమైనది..

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 14 : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని మద్దూరు మండల స్పెషలాఫీసర్ రాధిక అన్నారు. బుధవారం మండలంలోని గాగిళ్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి పదోన్నతి, బదిలీపై వెళ్లిన గుడిసె అంజయ్య, కర్రోళ్ల స్వర్ణ కుమార్, బూర్గు కనకయ్య, నర్సింహులును ఘనంగా సన్మానించారు. హెచ్ఎం ఉప్పల ప్రేమ్ కుమార్ మాజీ సర్పంచ్‌లు మేక మల్లే శం, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు

వరద బాధితుల కోసం విరాళాలు అందజేత

మహిళలు స్వయం ఉపాధి పొందాలి

సిద్దిపేట కమాన్, ఆగస్టు 14 : ప్రగతి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా రాణించాలని జిల్లా పంచాయతీ అధికారి దేవకీ అన్నారు. ఈ సందర్భంగా మహిళా పోలీసుస్టేషన్ సీఐ దుర్గా, సెట్విన్ సెంటర్ కో-ఆర్డినేటర్ అమీనాతో క